21న జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సు

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యోగా విద్యాలయ నిర్వాహకులు, అతిథులు

ఖైరతాబాద్, జనవరి 17: సిద్ధార్థ యోగా విద్యాలయం, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఈనెల 21న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జాతీయ ప్రకృతి విజ్ఞాన చికిత్స సదస్సును నిర్వహించనున్నట్లు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సదస్సుకు సంబంధించిన పోస్టర్లను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గాంధారి ప్రభాకర్, మహిళా కన్వీనర్ యానాల రాధికతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. 24 సంవత్సరాలుగా నేల కొండపల్లి కేంద్రంలో సిద్ధార్థ యోగగా విద్యాలయం నిర్వహకులు, ప్రకృతి వైద్యులు డాక్టర్ కేవై రామచంద్ర, డాక్టర్ ఎంజీ పద్మ ఇంటింటికీ తిరిగి ప్రకృతి వైద్య చికిత్సను అందిస్తూ ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను నయం చేశారన్నారు. కరోనా సమయంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యాన్ని పొందలేని సుమారు పది వేల మంది పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రకృతి చికిత్సను అందించి వారికి సాంత్వన కలిగించారన్నారు. 21వ తేదీ సదస్సుకు నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ దాసరి ప్రసాద్ రావు, ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ హాజరవుతున్నారని, భారతదేశ నలుమూల నుంచి, ఆస్ట్రేలియా, అమెరికా, కేనడా నుంచి ప్రతినిధులు వస్తున్నారని చెప్పారు. సదస్సుకు హాజరయ్యే వారికి టిఫిన్లు, భోజన వసతి కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

డీఎస్‌వోగా చందన్‌కుమార్

ఖమ్మం, జనవరి 17: జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా చందన్‌కుమార్‌ను నియమిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. జగిత్యాల జిల్లా ఇన్‌చార్జి డీఎస్‌వోగా పనిచేస్తున్న కే.చందన్‌కుమార్‌ను ఖమ్మం డీఎస్‌వోగా నియమించారు. ఈ మేరకు సివిల్ సప్లయీస్ శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లా డీఎస్‌వో, డీఎంగా శ్రీలత పనిచేస్తున్నారు.

కలెక్టర్‌ను కలిసిన డీటీవో మహ్మద్ గౌస్‌పాషా

రోడ్డు భద్రతా మాసోత్సవాల క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వీపీ గౌతమ్

రఘునాథపాలెం, జనవరి 17: జిల్లా రవాణా శాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మహ్మద్ గౌస్‌పాషా బుధవారం కలెక్టర్ వీపీ గౌతమ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించాలని డీటీవోకు సూచించారు. డీటీవో వెంట ఖమ్మం ప్రాంతీయ కార్యాలయం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ ఉన్నారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 14 నుంచి నిర్వహించనున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల వాల్‌పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. రవాణా శాఖకు సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కూడా ఆవిష్కరించారు.

మైనార్టీ పాఠశాలలో ప్రవేశ దరఖాస్తుల స్వీకరణ

కారేపల్లి, జనవరి 17 : తెలంగాణ మైనార్టీ పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పసుపులేటి శైలజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వతరగతిలో 160 సీట్లతో పాటు 6,7,8,తరగతులకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ధరఖాస్తులను www. tsresitelangana.cgg. gov.in వెబ్‌సైట్‌లో, టీఎంఆర్ఈఎస్ మొబైల్ యాప్‌లో ఫిబ్రవరి 6వ తేదీలోగా ఆన్‌లైన్ చేసుకోవాలన్నారు. మైనార్టీల కేటాయించిన సీట్లను భర్తీ చేసిన తర్వాత ఇతరులకు అవకాశం కల్పిస్తామని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

CHANGE OF NAME

* I, KOPPAVARAPU LAXMANA KUMAR CHANGED MY NAME AS KOPPARAPU LAKSHMAN KUMAR, S/o. KOPPARAPU SUBBARAO, R/o. H.NO.16-1-76, HIGH SCHOOL ROAD, PALONCHA-507115. BK.DIST. KMM

* I, KOPPAVARAPU SWETHA, CHANGED MY NAME AS KOPPARAPU SWETHA, W/o. KOPPARAPU LAKSHMAN KUMAR, R/o. H.NO.16-1-76, HIGH SCHOOL ROAD, PALONCHA-507115. BK.DIST. KMM

* I, KOPPAVARAPU LAXMI, CHANGED MY NAME AS KOPPARAPU LAKSHMI, W/o. KOPPARAPU SUBBA RAO R/o. H.NO. 16-1-76, HIGH SCHOOL ROAD, PALONCHA-507115. BK.DIST. KMM

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). ASHOK LEYLAND 3118 IL BS4 2019 Model. TS 28T 9969
Cell:9959445835
H.No. 6-8-100, 2nd Floor, KNR Mansion, Ganesh Basthi, Kothagudem, Bhadradri Kothagudem Dist.

ఒరిజినల్ మెమోస్ పోయినవి
ఆరెంపుల ఆకాంక్ష, S/o. ఆనందరావు, నివాసం : ఇ.నెం. 14-12-48, పాండురంగాపురం, ఖమ్మం నగరం, ఖమ్మం అను నేను కొత్త బస్టాండ్ నుండి పాండురంగాపురం ఆటోలో వెళ్తుండగా B.Tech 1st year, I sem (2E1AE) and 3rd year II sem (2P6BD) (Roll No: 18K91A0204) ఒరిజినల్ మెమోస్ పోయినవి. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు సంప్ర దించగలరు.
Cell: 9704345538

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందిస్తాం

రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి, జనవరి 17: ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందిస్తామని, అధికారులు నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపిక విషయంలో అధికారులు అర్హులను ఎంపిక చేయాలని కోరారు. అనంతరం 12 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డీవో గణేశ్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ శ్రీరాం, ఎంపీపీలు బోడా మంగీలాల్, వజ్జా రమ్య, నాయకులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, జూకూరి గోపాల్‌రావు, జొన్నలగడ్డ రవికుమార్, బజ్జూరి వెంకటరెడ్డి, బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి, ఎడవల్లి రాంరెడ్డి, వై సూర్యానారాయణ రెడ్డి, మద్ది మల్లారెడ్డి, బండి జగదీష్, తమ్మినేని నవీన్, చావా శివరామకృష్ణ, హఫీజుద్దీన్, గుండా దామోదర్‌రెడ్డి, బారి వీరభద్రం, అహ్మద్ అలీ, మాదాసు ఉపేందర్, చెన్నా మోహన్, అర్వపల్లి జనార్ధన్ గౌడ్, బెల్లంకొండ వెంకన్న, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో ఆర్ రమాదేవి, సీఐలు జితేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, ఎస్సై రమేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి పొంగులేటి

పలు కుటుంబాలకు మంత్రి పరామర్శ..

ఖమ్మం రూరల్, జనవరి 17: మండల పరిధిలోని చింతపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు తోట రామయ్య ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రామయ్య దశదిన కర్మలో పాల్గొన్నారు. తొలుత రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కూసుమంచి(నేలకొండపల్లి), జనవరి 17: కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో పలు కుటుంబాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బుధవారం పరామర్శించారు. మండలంలో ఏటుకూరి ముత్యాలరావు, నిమ్మగడ్డ నగేశ్, కూసుమంచిలో ఆడెపు లక్ష్మీ, గుండా రవీందర్‌రెడ్డి, కొండా రుత్తమ్మ కుటుంబాలను మంత్రి పరామర్శించారు. కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు శాఖమూరి రమేశ్, వెన్నెపూసల సీతారాములు, నెల్లూరి భద్రయ్య, గోవిందరావు నాయకులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం ఆసుపత్రిలో మంత్రి ఆకస్మిక తనిఖీలు..

తిరుమలాయపాలెం, జనవరి 17: మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం సాయంత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో ఆసుపత్రిలో డాక్టర్లు ఎవరూ లేరు. స్టాఫ్ నర్సు మరో ముగ్గురు సిబ్బంది మాత్రమే ఉన్నారు. వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది పనితీరు పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లుతో ఫోన్లో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని స్పష్టం చేశారు. ఎంపీపీ బోడ మంగీలాల్, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆచరణీయమైనవి అని మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని బుధవారం రాత్రి ఆయన ఆవిష్కరించారు.

నేలకొండపల్లిలోనే మార్చురీ

కూసుమంచి, (నేలకొండపల్లి), జనవరి 17: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇక నుంచి పోస్టుమార్టం చేసేందుకు మార్చురీని ఏర్పాటు చేసినట్లు ఖమ్మం రూరల్ ఏసీపీకి జిల్లా వైద్యాధికారి సమాచారాన్ని అందించారు. కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ మండలాల్లో జరిగే రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, సాధారణ మరణాలకు పోస్టుమార్టం నిర్వహించాలంటే ఇక నుంచి నేలకొండపల్లిలోనే నిర్వహించాలని డీఎంఅండ్‌హెచ్‌వో తెలిపారు.

పాలిటెక్నిక్ ఫలితాల్లో 'బొమ్మ' విద్యార్థుల ప్రతిభ

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 17: నగరంలోని బొమ్మ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఎస్‌బీటీఈటీ ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో టెన్ జీపీఏతో రాణించినట్లు కళాశాల చైర్మన్ బొమ్మ రాజేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలకు చెందిన ఏ.నవ్య టెన్ జీపీఏ, శ్రీలక్ష్మి 9.6 జీపీఏ, సుష్మిత, శ్వేతలు 9.3 జీపీఏలతో సత్తా చాటినట్లు వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను వైస్ చైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, సెక్రటరీ ఊదారు శ్రీధర్, డైరెక్టర్ మాధవి, ప్రిన్సిపాల్ రంజిత్, అధ్యాపకులు అభినందించారు.

ఆలయాల్లో హుండీల చోరీ

ఎర్రుపాలెం, జనవరి 17: మండలంలోని బనిగండ్లపాడులో మంగళవారం రాత్రి అంకమ్మ పేరంటాలమ్మ గుడి, శివాలయంలోని మూడు హుండీలను గుర్తు తెలియని దుండగులు హుండీలను పగులగొట్టి నగదును అపహరించారు. ఆలయ కమిటీల సభ్యులు బుధవారం ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నిత్యాన్నదానానికి రూ.50 వేల విరాళం

ఎర్రుపాలెం, జనవరి 17: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదానానికి ఖమ్మంకు చెందిన నాగినేని సత్యవాణి జ్ఞాపకార్థం ఆమె భర్త నాగినేని నరసింహస్వామి, కుటుంబసభ్యులు రూ.50 వేలను బుధవారం విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కే.విజయకుమారి, ప్రధాన అర్చకులు ఉప్పల విజయదేవశర్మ, అర్చకులు ఉప్పల విజయదేవశర్మ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలి

జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ప్రమీల

మాట్లాడుతున్న డీఐవో ప్రమీల

చింతకాని, జనవరి 17 : రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రమీల అన్నారు. చింతకాని పీహెచ్‌సీలో రోగులకు అందుతున్న వైద్యసేవలపై బుధవారం ఆమె స్థానిక వైద్యాధికారి, పల్లెదవాఖాన వైద్యులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎండీ ఆల్తాఫ్, వైద్యులు, సీహెచ్‌వో వీరేందర్, సూపర్‌వైజర్ వేమిశెట్టి కృష్ణారావు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

మధిర, జనవరి 17: పట్టభద్రులు అందరూ నవంబర్ 1, 2023 వరకు డిగ్రీ, సమానమైన విద్యార్హత కలిగి ఉన్న ప్రతిఒక్కరూ ఓటు హక్కు కోసం ఫారం-18 నందు దరఖాస్తు www.ceotelangana.nic.in దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

మహిళ పై పిచ్చికుక్క దాడి

కల్లూరు, జనవరి 17 : కల్లూరులో కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. కల్లూరుకు చెందిన సుశీల అనే మహిళపై పిచ్చికుక్క బుధవారం దాడిచేయడంతో తీవ్రగాయాలయ్యాయి. ఆ మహిళ స్థానికంగా ఉన్న ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నది.. సంబంధిత అధికారులు కుక్కలను నియంత్రించాలని కోరారు.

ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

తల్లాడ, జనవరి 17: ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో కోటయ్య అన్నారు. పినపాకలో ఉపాధి హామీ పనులపై బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ ఏడాది ఉపాధి పనులు ప్రారంభమైనందున వాటిని చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పనులను గుర్తించి పనులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పెనుబల్లిలో పారిశుధ్య పనులు

పెనుబల్లి, జనవరి17 : పెనుబల్లి వైద్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం పారిశుధ్య పనులు చేపట్టారు. దీనిలో భాగంగా హెచ్‌ఎస్ నాగేశ్వరరావు, హెచ్‌ఈవో పొట్టెమ్మ, సర్పంచ్ తేజావత్ తావునాయక్‌తో కలిసి పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ప్రజలు దోమలు విషజ్వరాల బారిన పడకుండా ఉండేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

వైరా రూరల్, జనవరి 17: ఓ వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న లయన్స్ క్లబ్ బాధ్యులు బాధితుడి కుటుంబానికి మూడు నెలలపాటు సరిపోయేలా బుధవారం నిత్యావసర వస్తులను అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షుడు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ.. ముసలిమడుగుకు చెందిన ఈజీఎస్ ఎఫ్ఏ కొమ్ము నాగేశ్వరరావు క్యాన్సర్‌కు ఆపరేషన్ చేయించుకొని చికిత్స పొందుతున్నాడని అన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే లయన్స్ క్లబ్ వైరా సభ్యురాలు గద్దె నీరజ తన పుట్టినరోజు నాడు ప్రకటించిన విధంగా మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసినట్లు చెప్పారు.

నిలకడగా తమ్మినేని వీరభద్రం ఆరోగ్యం

ఖమ్మం, జనవరి 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. గుండెపోటు, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ హైదరాబాద్ ఏఐజీ ఆసుపత్రిలో మంగళవారం చేరిన తమ్మనేని.. క్రమంగా కోలుకుంటున్నారు. బీపీ అదుపులో ఉండడంతోపాటు చికిత్సకు స్పందిస్తున్నారని హెల్త్ బులిటెన్‌లో వైద్యులు తెలిపారు. ఉపిరితిత్తుల్లో ఉన్న నీటిని తొలగిస్తున్నట్లు చెప్పారు. వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతోందని, అన్ని రకాల వైద్య సేవలూ అందిస్తున్నామని వైద్యులు తెలిపారు.

రహదారి భద్రత.. ప్రతిఒక్కరి బాధ్యత : ఎంవీఐ

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంవీఐ వెంకటపుల్లయ్య

సత్తుపల్లి రూరల్, జనవరి 17 : రహదారి భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని ఎంవీఐ కార్యాలయంలో లైసెన్స్‌ల కోసం వచ్చిన వారితో రహదారి భద్రత సిబ్బంది బుధవారం ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని, వాహనపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

మానసిక ఇబ్బందులతో మహిళ ఆత్మహత్య

మామిళ్లగూడెం, జనవరి 17: మానసిక ఇబ్బందులతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖమ్మం నగరంలో బుధవారం చోటుచేసుకుంది. త్రీటౌన్ పోలీసుల కథనం ప్రకారం.. నగరంలోని పంపింగ్‌వెల్ రోడ్డుకు చెందిన గంజి సుబ్బలక్ష్మి (52) తన కుటుంబంతో అదే ప్రాంతంలో నివాసముంటోంది. ఆమె కుటుంబం కిరాణా దుకాణం, చిన్న చిన్న చిట్టీలు నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తోంది. కుమార్తె కల్యాణికి వివాహం కాలేదు. కుమారుడు నర్సారెడ్డి మొబైల్‌షాప్ నిర్వహిస్తున్నారు. అయితే వ్యాపారం సక్రమంగా నడవకపోవడంతోపాటు చిట్టీ పాటల్లో తీవ్ర నష్టాలు రావడంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు కూతురుకు వివాహం కాకపోవడంతో సుబ్బలక్ష్మి మానసికంగా ఇబ్బందులకు గురవుతోంది. ఈ క్రమంలో పైఅంతస్తులోకి వెళ్లి ఫ్యాన్‌కు ఉరేసుకుంది. పైకి వెళ్లిన తల్లి ఇంకా కిందకి రాకపోవడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు వెంటనే పై అంతస్తుకు వెళ్లి చూశారు. అప్పటికే ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఉండడాన్ని గమనించి చుట్టుపక్కల వారి సహాయంతో కిందకి దించారు. అప్పటికే మృతిచెందడంతో త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. కుమారుడు నర్సారెడ్డి ఫిర్యాదు మేరకు సీఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మామిళ్లగూడెం, జనవరి 17: ద్విచక్రవాహనం ఢీకొని యువకుడు మృతిచెందిన ఘటన ఖమ్మం నగరంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. త్రీటౌన్ పోలీసులు బుధవారం తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చింతపల్లి గ్రామానికి చెందిన మేకల సందీప్ (26) అనే యువకుడు ఈ నెల 15న ఖమ్మంలోని అంకురా ఆసుపత్రి నుంచి ఖమ్మం జలగంనగర్‌లో ఉన్న తన అత్తగారి ఇంటికి బైక్‌పై వెళ్తున్నాడు. నగరంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపైకి చేరుకోగానే.. కాల్వొడ్డు నుంచి మయూరిసెంటర్ వైపు వెళ్తున్న మరో ద్విచక్రవాహనం అతడిని బలంగా ఢీ కొట్టింది. దీంతో అతడు కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన అతడిని అక్కడే ఉన్న ద్విచక్రవాహనదారులు ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కొసం మరో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అతడు అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. అయితే మృతుడికి నాలుగు నెలల కుమారుడు ఉన్నాడు. అతడికి ఆరోగ్యం బాగలేకపోవడంతో నగరంలో ఓ ప్రైవేటు పిల్లల ఆసుపత్రిలో వైద్యం చేయిస్తున్నారు. కుమారుడు దగ్గర ఉన్న భార్య ప్రవళికకు భోజనం అందించి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుడి తండ్రి యాకయ్య ఫిర్యాదు మేరకు త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

కల్లూరు, జనవరి 17 : లింగాల గ్రామంలో పలు శాఖలకు చెందిన అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నేరుగా వరి విత్తే విధానంపై రైతులకు వివరించారు. వికాస్ భారత్‌పై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి కేంద్రం నుంచి వచ్చే పథకాలపై అవగాహన కల్పించి మాట్లాడుతూ రైతులు, ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులతో పాటు వికాస్ భారత్ ప్రతినిధులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రుణాలపై రాయితీ పొందండి

వేంసూరు, జనవరి17 : వ్యవసాయ సాగుకు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి రాయితీ పొందాలని యూనియన్ బ్యాంకు మేనేజర్ రవికుమార్ చువాన్ కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించే కార్యక్రమంలో భాగంగా పల్లెవాడ, చోడవరం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ సాగుకు తీసుకున్న క్రాఫ్ రుణాలు ఏడాది లోగా చెల్లించిన వారికి మూడు శాతం వడ్డీ రాయితీని కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్, ఏపీఎం శ్రీనివాస్, ఏపీవో కోటేశ్వరరావు పాల్గొన్నారు.

చిన్నారులకు దుప్పట్ల పంపిణీ

సత్తుపల్లి రూరల్, జనవరి 17 : గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో నిరుపేద చిన్నారులకు దుప్పట్లు, ఆటవస్తువులను గంగారంలో బి ఎర్నెస్ట్‌పాల్ ఆధ్వర్యంలో బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, ఏసుబాబు, మాల్యాద్రి, మోహన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు కందాళ పరామర్శ

మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి(నేలకొండపల్లి), జనవరి 17: నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. పైనంపల్లిలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుక్కల శ్రీనును పరామర్శించారు. ఇటీవల మృతిచెందిన కుక్కల సైదాలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జిల్లా మత్స్యశాఖ మాజీ చైర్మన్ యడవల్లి చంద్రయ్య ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, సీడీసీ చైర్మన్ లీలా ప్రసాద్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన డీఏవో

పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల

ఎర్రుపాలెం, జనవరి 17: మండలంలోని అయ్యవారిగూడెంలో జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల బుధవారం పంటల వివరాల నమోదు, క్షేత్ర ప్రదర్శనను పరిశీలించారు. వరి, మిర్చి, మొక్కజొన్న తదితర పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం అయ్యవారిగూడెంలో వ్యవసాయ పరపతి సంఘం నందు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లందరూ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువులు విక్రయించాలని, క్రయ విక్రయాలను రిజిష్టర్లలో నమోదు చేయాలని సూచించారు. క